## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

**MANA VAARTHA**





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 18 ఫిబ్రవరి 2025 పేజీలు : 5 వెల : 2.00



# కెసిఆర్ జన్మదిన సందర్భంగా
## యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షణ



**-తెలంగాణ కళ కళ్ల ముందు ఉందంటే కారణం కేసీఆర్...**
**-తెలంగాణ ప్రజల నీరాజనాలు అందుకున్న మహానేత కేసీఆర్....**
**-కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి...**
**-మాజీ మంత్రి సూర్యపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి...**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహుడి ఆలయ పునర్నిర్మాత సృష్టికర్త కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం రోజు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహుడి గిరి ప్రదక్షణ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , బూడిద బిక్షమయ్య గౌడ్ , జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తో కలిసి గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి పాదాల వద్ద కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ కెసిఆర్...ఈ మూడు అక్రరాలకు తెలంగాణ చరిత్రలో ప్రత్యేక అధ్యాయం ఉంటుంది. ఈ రోజున ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ మన కళ్ల ముందు ఉందంటే దానికి కారణం కేసీఆర్. ఉమ్మడి రాష్ట్రం భావన%ౌ%పెరిగిపోయి ఇక ప్రత్యేక రాష్ట్రం అన్నది అసాధ్యం అన్న వాతావరణంలోఆయన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధిస్తానని సొంత పార్టీ పెట్టుకున్నారు. సాహసోపేతమైన రాజకీయ అడుగు. ఆయనకు చంద్రబాబు మంత్రి పదవి ఇవ్వలేదని టీఆర్ఎస్ పార్టీని పెట్టారని అంతే తప్ప..తెలంగాణ కోసం కాదని కొంత మంది వాదిస్తారు. అందులో ఎంత నిజముందో కానీ ఆయన ఆ పార్టీ పెట్టడం వల్లనే నేడు తెలంగాణ అనే స్వప్నం సాకారం అయింది.అవకాశాలను అంది పుచ్చు కోవడంలో కేసీఆర్ ను మించిన వారు లేరు. రాజకీయ పోరాటం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధన అనేది క్లిష్టమైన విషయం. అయినా ఎక్కడా దారి తప్పకుండా పోరాటం చేశారు. ప్రజల్లో సొంత రాష్ట్ర భావన పెంచేలా ఎప్పటికప్పుడు ఉపఎన్నికలతో రాజకీయాలు చేశారు. కొన్ని సార్లు ఎదురు దెబ్బలు తిన్నారు..కానీ ఆయన ఎప్పుడూ వెనుకబడిపోలేదు. ఓ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి రాజకీయంతో పార్టీ ఆయన చేతుల్లో నుంచి జారిపోయే ప్రమాదంలో పడింది. కానీ ఆ తర్వాత రెండు నెలల్లనే ఉద్యమం ఆకాశమంత స్థాయికి తీసుకెళ్లారు. ఆమరణ దీక్ష ప్రకటన తర్వాత కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేయక తప్పలేదు. తెలంగాణ ఏర్పాటు తర్వాత దాదాపుగా పదేళ్ల పాటు ఆయన సీఎంగా ఉన్నారు. దశాబ్దాలుగా తెలంగాణను పట్టి పీడిస్తున్న సమస్యలకు పరిష్కారం చూపించేందుకు ప్రయత్నించారు. తెలంగాణలోఎంతో దిగువన ప్రవహించే గోదావరిని ఎత్తి పోసుకవడానికి అన్ని చోట్లకు తరలించడానికి కాళేశ్వరం నిర్వహించారు. అదే కాళేశ్వరం ఇవాళ ప్లాన్ చేయాలంటే కనీసం ఐదు లక్షల కోట్లు అవుతుంది. ఇక పదేళ్ల కాలంలో హైదరాబాద్ రూపరేఖలు మారిపోయాయి. విదేశీ నగరాల లుక్ వచ్చింది. పాలన విషయంలో%ౌ%అభివృద్ధి విషయంలో కేసీఆర్ ది వంక పెట్టలేని పాలన అందించారు.కేసీఆర్ అన్నింటిలోనూ వందకు వంద శాతం పర్ ఫెక్ట్ కాకపోవచ్చు. అలా ప్రతి విషయంలోనూ నూటికి నూరుశాతం కరెక్ట్ గా ఉండేవారు ఉండరు. ఆయన కూడా కొన్ని తప్పులు చేసి ఉండవచ్చు. రాజకీయాల్లో ఓటమిని ఓ రాజకీయ నాయకుడి వైఫల్యంగా చెప్పలేం. గత ఎన్నికల్లో కేసీఆర్..బీఆర్ఎస్ రాజకీయంగా చేసిన వ్యూహాత్మక తప్పిదాల వల్ల జరిగి ఉండవచ్చు కానీ.. ఈ కారణంగా ఆయన సాధించిన విజయాలను..తెలంగాణ కోసం చేసిన పోరాటాన్ని తక్కువ చేయలేం. కేసీఆర్ కొడితే గట్టిగా కొట్టడం అలవాటని ఇటీవల చెప్పుకున్నారు. మరోసారి ప్రత్యర్థుల్ని ఆయన అలా కొట్టలేరని అనుకోలేం. అయితే కొట్టినా కొట్టకపోయినా కేసీఆర్ కు తెలంగాణ చరిత్రలో ప్రత్యేక అధ్యాయం ఎప్పటికీ ఉంటుంది. ఈ కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మండల పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు




**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి,ఫిబ్రవరి17( మనవార్త)** తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తల సమక్షంలో కేక్ ను కట్ చేసి అనంతరం డా బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఎమ్మెల్యే చెట్లు నాటారు.

# అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలి

**-ప్రజావాణిలోహెూకలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -17 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** ప్రజావాణి అర్జీలకు వేగంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు.హెూ ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు.. రెవెన్యూ శాఖకు - 52, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ కు- 14, జిల్లా సంక్షేమ అధికారి, ఉపాధి కల్పన అధికారికి 6 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేటకు 4, జిల్లా వైద్యాధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, డీఆర్ డీఓ, విద్యా శాఖకు మూడు చొప్పున, వ్యవసాయ శాఖ, సెస్, ఎస్పీ కార్యాలయం, ఎంపీడీవో తంగళ్లపల్లికి రెండు చొప్పున, అటవీ శాఖ, ఎస్డీసీ, ఆర్టీఓ, మైన్స్ ఏడీ, ఆర్ సీఓ, ఎక్సైజ్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, మత్స్య శాఖ, జిల్లా పౌర సరఫరాల అధికారి, ఎంపీడీవో వీర్నపల్లి, చందుర్తి, వేములవాడ, గంభీరావుపేట బోయినపల్లికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణిలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయ విమాన గోపుర కుంబాభిషేక సంప్రోక్షణ



**-పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలి....**
**-సంబంధిత అధికారులను ఆదేశించిన దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్...**

యాదాద్రి భువనగిరి జిల్లా, ఫిబ్రవరి 17 (మన వార్త జిల్లా ప్రతినిధి)ఈ నెల 19 నుండి 23 వరకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవములను అత్యంత వైభవంగా నిర్వహించాలని , పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రోజు యాదగిరిగుట్ట దేవస్థాన కార్యాలయంలో దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి , ఆలయ ఈ. ఓ భాస్కరరావు , ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమీషనర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు నిర్వహించే స్వామివారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు కేటాయించిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.వి ఐ పి లను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి రోజు వివిధ ప్రాంతాల నుండి దేవాలయానికి ఎక్కువ మంది భక్తులు వస్తారని దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లను చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు , భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ , ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని , ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి , క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత , శానిటేషన్ , తాగునీటి సదుపాయాలు , మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం పర్య వేక్షణ జరపాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు , ట్రాఫిక్ నిర్వహణ , భద్రతా , పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని , మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. సూదుర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ వారు అదనపు బస్సులు నడపడంతో పాటు , రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు జరిగే మహెూత్సవాన్ని భక్తుల భాగస్వామ్యంతో గొప్పగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈ ఓ శోభారాణి , భువనగిరి , చౌటుప్పల్ ఆర్డీఓలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , ఏ సి పి రమేష్ , మండల తహసీల్దార్ లు , ఎంపీడీవో లు , మున్సిపల్ కమిషనర్లు , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## పెద్దగట్టు జాతరకు పోటెత్తిన భక్తులు




సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్పల్లిలోని లింగమంతుల స్వామి(పెద్దగట్టు) జాతర రెండవ రోజు సోమవారం భక్తులు పోటెత్తారు.రెండవ రోజు చౌడమ్మ బోనాలు సమర్పించారు. మహిళా భక్తులు బోనాలతో వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి చౌడమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..

జమ్మికుంట, ఫిబ్రవరి 17( మన వార్త ప్రతినిధి): అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం సిబ్బందితో కలిసి సోమవారం పెట్రోలింగ్ చేయుచుండగా కెనాల్ దగ్గర రెండు ఇసుక ట్రాక్టర్ల ను పట్టుకొని విచారించగా వాటికి సంబందించిన అనుమతి లేకపోవడంతో ట్రాక్టర్ల ను స్టేషన్ కు తరలించి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న కొరపల్లి గ్రామానికి చెందిన బండ అరవింద్ తండ్రి వెంకన్న ను, తనుగుల గ్రామానికీ చెందిన జక్కే ప్రతాప్ ల పై కేసు నమోదు చేసినట్లు సీఐ స్పష్టం చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక ను అక్రమంగా రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్



**గంభీరావుపేట ఫిబ్రవరి 17 మనవార్త ప్రతినిధి.** గంభీరావుపేట కెంద్రానికి చెందిన నేతుకుంట నర్సయ్య గుండె పోటు తో స్వర్గస్తులైనారు నిరుపేద కుటుంబానికి చెందిన నర్సయ్య మరణంతో కుటుంబ పరిస్థితులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ తృణప్రాయంగా కార్యకర్తల ద్వారా కుటుంబానికి 25 కేజీల సన్న బియ్యాన్ని వితరణగా ఈరోజు ఇవ్వడం జరిగింది అలాగే వారి ఆత్మ శాంతించాలని మరియు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మండల కాంగ్రెస్ పక్షాన తెలియజేయడం జరిగింది,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు అర్హతలను బట్టి వారి కుటుంబానికి చేరవేసే దిశగా కాంగ్రెస్ పార్టీ సహకారంతో హమీద్ ఎప్పటికప్పుడు కుటుంబానికి అండదండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా శంకర్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి, లక్కం బాబు, బరిగల సురేష్, చంద్రం యాదవ్, , బంగ్లరాజు గౌడ్, జంగం రాజులు, మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలో బీ సీ లందరూ కుల గననను చేయించుకోగలరు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 17 (మనవార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మరల లెక్కించని కుటుంబాలను లెక్కించాలని తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వ బల్దియా టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 కాల్ చేస్తే ఎన్యుమారేటర్ మన ఇంటికే వచ్చి కుటుంబ లెక్కలు కులానికి సంబంధించిన లెక్కలు సామాజిక స్థాయి వివరాలన్నిటిని నమోదు చేస్తారు రాష్ట్రంలో బీసీలందరూ మన హక్కులను మనమే ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని గత 75 సంవత్సరాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టాలని ఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు జిల్లా నాయకులు కాసు రామాచారి జక్కుల పాల్గుణ తదితరులు పాల్గొని పిలుపునిచ్చారు


చేర్పిస్తే ఫారిన్ టూర్లు, కమీషన్లు అని ఆశ చూపడంతో చాలా మంది కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఈ బిజినెస్ కారణంగా రియల్ ఎస్టేట్ రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ఒక్కొక్కరు రూ.లక్ష నుంచి రూ.కోటి, రూ.2 కోట్లు ఇన్వెస్ట్ చేసి మోసపోయారు. ఇలాంటి ఏజెంట్లలో రమేశ్ గౌడ్ ఒకడు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలానికి చెందిన ఇతను ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రూ.100 కోట్ల వరకు వసూలు చేసినట్లు తెలిసింది.డబ్బంతా ఇక్కడే ఉంటే ఎప్పటికైనా దొరికిపోతామని ముందుజాగ్రత్తతో అతడు హవాలా రూపంలో దుబాయ్ కి డబ్బులు పంపించాడు. దాదాపు రూ.35 కోట్ల వరకు డాలర్ల వరకు డ్రా చేసుకుని అక్కడే ఆస్తులు కొనుగోలు చేశాడు. అలా అక్కడ పదేళ్ల వరకు నివసించేలా వీసా కూడా సంపాదించాడని సీఐడీ అధికారులు గుర్తించారు.

## నేతి శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన అంజయ్య స్వామి



**గజ్వేల్ ఫిబ్రవరి 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య నాయకుడు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్ కు యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా సోమవారం నాడు ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అనగా 23 - 02 - 2025 రోజున నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా నేతి శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మల్లికార్జున స్వామి పట్నాలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ ఫిబ్రవరి 17 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ అర్బన్ మండలం మారుపక గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ,పట్నం,బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ యాదవ సంగ సభ్యులందరూ కలిసి మల్లికార్జున స్వామి వారి దేవాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. అంగరంగ వైభవంగా మల్లన్న స్వామికి పట్నాలు వేసి ఒగ్గు కళాకారులతో ఒగ్గు కథలతో స్వామి వారిని మెప్పిస్తున్నారని పేర్కొన్నారు.. కులం ఒక బలగం బలం అని నిరూపిస్తూ అందరు కలసి ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయాన్ని నిర్మించడం గొప్ప విషయమన్నారు. సట్టి వారాలలో మల్లన్న స్వామి వారికి ఎంతో నిష్టతో పూజలు చేస్తారని అన్నారు.పేద ప్రజల కొంగు బంగారమైన ఆ మల్లన్న స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఆలయానికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు తప్పకుండా అందజేస్తానని తెలిపారు.

## కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలి



**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**

**-తంగళ్లపల్లి మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ...**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -17 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రతి రోజూ కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లిలోని సిరిసిల్ల మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిలోని బియ్యం, కూరగాయలు, పండ్లు, కోడి గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్ పరిశీలించి, స్వయంగా కలెక్టర్ ఆ నీటిని తాగి నాణ్యతను తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాలు మేరకే ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, కోడి గుడ్లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షల దృష్ట్యా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిత్యం చదివించాలని ఆదేశించారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూసా ఫాతిమా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు



**-బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ సూచన మేరకు...**

**-ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన ఎల్కతుర్తి మండల పార్టీ బిఆర్ఎస్ నాయకులు...**

**-మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ...**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి17( మన వార్త ప్రతినిధి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు అలాగే కార్మెల్ స్కూల్లో పండ్లు పంపిణీ చేసిన అనంతరం సొసైటీ ఆవరణలో చెట్లు నాటి పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కలగానే మిగిలిపోతున్న తరుణంలో టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి ఉద్యమ నాయకులుగా ముందుండి ప్రజాక్షేత్రంలో శాంతియుతంగా తెలంగాణ కోసం సంబంధ వర్గాల ప్రజలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకులు కెసిఆర్ అన్నారు సాధించిన తెలంగాణను రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు అని అన్నారు. మున్ముందు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిండు నూరేళ్లు జీవించాలని హృదయపూర్వకంగా 71 వ జన్మదిన శుభాకాంక్షలు మండల పార్టీ పక్షాన తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడ్డ శేషగిరి రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ సీనియర్ నాయకులు కుర్ర సాంబమూర్తి గౌడ్ దేవేందర్రావు వెంకటేష్ యాదవ్ అంబాల రాజ్ కుమార్ చెవుల కొమురయ్య ప్రేమ్ సాగర్ రావు వేముల శ్రీనివాస్ నవీన్ రావు బాపూరావు రవీందర్ రాజేందర్ భగవాన్ గౌడ్ సురేష్ యాదవ్ తిరుపతి రాజారాం ప్రవీణ్ కుమార్ సందీప్ సతీష్ మహిళ నాయకులు మేరీ భాగ్య అనూష రజిత కెసిఆర్ అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## సుజాతనగర్ సెంటర్లో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 17 (మన వార్త ప్రతినిధి)** కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పటల్లో డాక్టర్ తో మొక్క నాటి హాస్పిటల్ కి వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఫ్రూట్స్ బ్రెడ్ పాలు పంపిణీ చేసిన అనంతరం సుజాతనగర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి బాంబులు కాల్చి అంబరానంటిన సంబరాలు జై తెలంగాణ జై కేసీఆర్ జై వనమా జై రేగా మారు మోగిన సుజాత నగర్ సెంటర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సుజాతనగర్ రైతు సమన్వయ మండల అధ్యక్షులు పెద్దమల నరేంద్ర కుమార్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లావణ్య సత్యనారాయణ బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు ఎండి హుస్సేన్ ఎక్స్ ఎంపిటిసి కాజా సర్పంచులు బానోతు లక్ష్మణ్ గూగుల్ నెహ్రూ గరిక నాగేంద్ర యూత్ అధ్యక్షులు మాన్సింగ్ బాలాజీ నాయక్ చంద్రగిరి కొండలు దొడ్డి రమేష్ తమ్మిశెట్టి అశోక్ సీతారాములు చల్డి రవి మాలోత్ భీముడు కుమార్ లక్ష్మణ్ ఓర్సు ఉపేందర్ మండే పూర్ణచంద్రరావు ధర్మరాజు నరసింహారావు కత్తి బాలకృష్ణ మాసిన శ్రీకాంత్ చిట్లూరి సుధీర్ కుమార్ చిమట అప్పారావు ఓలిశెట్టి ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ యుపిఎస్ రవికంపాడు స్కూల్ బిల్డింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టర్ కు భూపతి శ్రీనివాసరావు వినతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 17 (మనం వార్త ప్రతినిధి)**మా తండ్రిగారైన భూపతి అప్పారావు వారి జీవిత కాలములో విద్య, స్థాపన, మండల వనరుల కేంద్రం,పతకం లో భాగంగ ఎం పి యు పి ఎస్ రావికంపాడు లో అసంపూర్తిగా గల ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి అదనపు గదులు నిర్మించినారు. అట్టి నిర్మాణం పూర్తి అయినప్పటికి ఇప్పటివరకు సదరు బిల్లుకు సబంధించిన రు.1,35,000/-(అక్షరాల ఒక లక్షా ముప్పై అయిదు వేల రూపాయలు) లు రావలసి యున్నది. కాని ఇప్పటివరకు బిల్లు రాలేదు.ఈ డబ్బులు .1,35,000/- అప్పుచేసి సదరు స్కూలు యొక్క 4వ తరగతి అదనపు గదులు నిర్మించియున్నాడు. పూర్తి చేసిన కొన్ని రోజులకు మా తండ్రి మరణించినారు. సదరు అప్పుగా తెచ్చిన డబ్బులకు వడ్డీలకు వడ్డీలు కడుతూ నేను, నా కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నాము. అప్పులవాట్లు మా కుటుంబాన్ని నిలదీస్తున్నారు. నేను, నా భార్య, నా కూతురు ఈ అప్పుల వలన మానసికంగా కృంగిపోవుచున్నాము. ఇంట్లో వుండే పరిస్థితిలేదు. దీని వల్ల మా అమ్మగారికి ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తున్నది. ఈ పై విషయము గురించి అధికారులకు దరఖాస్తు పెడుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు కావున దయగల తమరు నా పరిస్థితిని అర్థంచేసుకొని మా నాన్నగారి ద్వారా మాకు రావలసిన విద్య, స్థాపన, మండల వనరుల కేంద్రం, పదకం ద్వారా నిర్మించిన అదనపు తరగతిగదులకు సంబందించి డబ్బులు మంజూరు చేసి ఇప్పించి మా కుటుంబాన్ని ఆదకోగలరని భూపతి శ్రీనివాసరావు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు

## బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**-ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు జిల్లా బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత...**

**-కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు...**

**-పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం...**

**వేములవాడ ఫిబ్రవరి 17 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా 42 శాతం రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు విద్యలో ఉపాధిలో 56 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సోమవారం రోజున రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు బీసీ సాధికారిత సంఘం పక్షాన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తో పాటుగా పలువురు సంఘ నేతలు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు.అంతే కాకుండా నవంబర్ 6 నుండి సుమారు 50 రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా, పటిస్టవంతంగా, సంపూర్ణంగా , శాస్త్రీయంగా జరుగలేదని సర్వే తప్పుల తడకగా మారిందని అన్ని బీసీ కుల సంఘాలు,మేధావులు,సామాజిక వేత్తలు వ్యతిరేకించడంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఈ నెల 16 నుండి 28 వరకు సర్వే చేపట్టుటకు నిర్ణయించినట్లు, ప్రభుత్వం సర్వేకు విధించిన గడువు 12 రోజులు సరిపోదని, నెల రోజులకు గడువును పెంచాలని కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ లు పేర్కొన్నారు.సమగ్ర కుటుంబ కులగణన రీ సర్వేలో డోర్ లాక్ వలన తప్పిన కుటుంబాలతో పాటుగా, వలస వెళ్ళిన వారి కుటుంబాల వివరాలను,రోడ్డు ప్రక్కన గుడిసెలో ఉంటున్న వారి వివరాలను, సంచార జాతుల వారి వివరాలను సేకరించాలని కూడ కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల బాలయ్య జిల్లా బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, గుజ్జేతార జిల్లా బీసీ సాధికారిత సంఘం మహిళ అధ్యక్షులు, తీగల శేఖర్ గౌడ్, జిల్లా బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి, ఆకారపు మహేష్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు నాగుజ్జీ శివరాం జిల్లా బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి, మారం కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు, చింతకుంట వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు, బీసీ జిల్లా నేతలు ఎట్టము సాయికృష్ణ, ఎంద్రాల నాగరాజు, కైర పర్షరాం,గాజుల మనోహర్,కొడిమ్యాల వేణు, బత్తుల బుమేష్,దుమాల రవి, ఇప్పపుల రవి,సుక్కి శ్రీనివాస్, అన్నారపు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో అనంతారం విద్యార్థుల ప్రతిభ




**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర స్థాయి నిర్వహించిన కరాటే పోటీలలో విద్యార్థులు పాల్గొని బంగారు,కాంస్య పథకాలు సాధించడం జరిగింది.అందులో సిహెచ్.రసన్య బంగారు పతకం,వర్షిత,మౌనిక,రజిత,తేజస్విని కాంస్య పథకాలు సాధించడం జరిగింది.ఈ పోటీల్లో కందికట్కూరు గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ పెద్ది రాజు ఆధ్వర్యంలో వీరు ప్రతిభ చూపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు ఆత్మరక్షణకు కరాటే అవసరమన్నారు.ప్రతిభ సాధించిన విద్యార్థులకు సోమవారం రోజున పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు విద్యార్థులను అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**జహీరాబాద్, ఫిబ్రవరి 17 (మన వార్తా):** ద్విచక్ర వాహనం బస్సు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు సివిల్ కూలీ పని చేసే యువకులు మృతి చెందినట్లు మృతుల కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ నియోజకవర్గం హెూతి బి గ్రామ పంచాయతీ పరిది అర్జున్ నాయక్ తండా నివాసులైన రాథోడ్ శంకర్, జతోత్ పవన్ లు గొడిగార్ పల్లి లో ఓ విందు కార్యక్రమం ముగించుకుని, సిద్దాపూర్ లో మరో విందు కార్యక్రమానికి ద్విచక్ర వాహనం పై సుమారు రాత్రి 11 గంటల సమయం తర్వాత బయలుదేరారు. కోహిర్ మండలం గొడిగార్ పల్లి శివారు అడవి ప్రాంతంలో వెళుతూ ఆర్టీసి బస్సును ఢీకొన్నారు. తీవ్ర రక్తస్రావం జరిగి గాయాల పాలైన క్షతగాత్రుల్లో ఒకరు అక్కడే మృతి చెందగా, ఇంకొకరిని హైదరాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారు. మృతదేహాలకు జహీరాబాద్ ప్రభుత్వ ప్రాంతీయ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించారు..



**గంభీరావుపేట విష్లవరి 17 (మనవార్త ప్రతినిధి )**జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ పెంచలయ్య గంభీరావుపేట కమ్యూనిటీ హేల్త్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించారు.హాస్పిటల్ లో జరుగుతున్న డెలివరి ల కోసం మరియు వైద్యం కోసం అడిగి తెలుసుకున్నారు.డెలివరి ల ఇంకా పెంచాలని ఆసుపత్రి స్టాఫ్ పనితీరు బాగుందని ఇంకా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని పలు సూచనలు చేసారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సృజన్ శ్రీవాత్సవ్, ఆర్ ఎం ఓ డాక్టర్ సిందూజ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# అంతర్గత మార్కుల మూల్యాంకనం పరిశీలన..



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి అంతర్గత మూల్యాంకనం లో భాగంగా సోమవారం రోజున వెల్జిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పదవ తరగతి అంతర్గత మూల్యాంకన పరిశీలన కమిటీ సభ్యులు దూస గోవర్ధన్ వారి ఆధ్వర్యంలో తూముకుంట నరేందర్ రెడ్డి,పత్తి వంశీదర్ రెడ్డిలు పరిశీలించారు.ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థుల ఫెయిర్ నోట్స్ మార్కులను మరియు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కాట్నపెల్లి స్వామిరెడ్డి,అయ్యన్నగారి.హరికృష్ణా రెడ్డి,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల క్యాలెండర్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..



**–టీపీసీసీ అధికార ప్రతినిధి, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ శ్రీకాంత్ రావు...**

**గజ్వేల్ ఫిబ్రవరి 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఉద్యోగాల క్యాలెండర్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ బండారు శ్రీకాంత్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన కరీంనగర్– మెదక్– నిజామాబాద్– అదిలాబాద్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుతో కల్సి ప్రజారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో నిరుద్యోగ విద్యార్థి యువకులకు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ముందస్తు జాబ్ క్యాలెండర్ ప్రకటించడం జరిగిందని, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయించడం జరిగిందని తెలిపారు. కావున ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి ప్రచార సభలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మఖాన్ సింగ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ కార్యదర్శులు నాయిని యాదగిరి, గోపాలరావు అడ్వకేట్, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్ యజమానులతో కమీషనర్ సమీక్షా సమావేశం



**జహీరాబాద్, ఫిబ్రవరి 17 (మన వార్తా):** జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని టిఫిన్ సెంటర్స్, హెూటల్స్, రెస్టారెంట్స్, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులతో పురపాలక సంఘం కమీషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. టిఫిన్ సెంటర్స్, హెూటల్స్, రెస్టారెంట్స్, ఫంక్షన్ హాల్స్ కు సంబంధించిన వ్యాపార సమూహం నందు ఉత్పత్తి అయిన చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి పురపాలక సంఘం వాహన కార్మికులకు ఇవ్వాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే 500 రూపాయల వరకు జరిమానా విధించబడునని హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 120 మైక్రాన్స్ వరకు ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి అన్ని సమూహాల యందు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు. నిషేదిత ప్లాస్టిక్ దొరికితే 10 వేల రూపాయల వరకు జరిమానా విధించి, వ్యాపార లైసెన్స్ ను రద్దు చేస్తామన్నారు. తప్పనిసరి వ్యాపార ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు...



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 (మనవార్త ప్రతినిధి)** శేరిలింగంపల్లి బీఆర్ఎస్ స్థానిక నేత మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు.. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్ జోగినపల్లి సంతోష్ కుమార్, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి వచ్చిన సంతోష్ కుమార్ కి ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు,ఈ సందర్భంగా హరితసేన,గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మజీద్ బండ ప్రభుత్వ పాఠశాలలో వృక్షార్చన కార్యక్రమంలో బాగంగా స్కూల్ విద్యార్థులతో కలిసి సంతోష్ కుమార్ మొక్కలు నాటారు,వృక్షార్చన కార్యక్రమం అనంతరం స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం శేరిలింగంపల్లి స్థానిక బీఆర్ఎస్ నేత రవి యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా, మాజీ బిసి కమిషన్ మెంబర్ కిషోర్ గౌడ్,గ్రీన్ ఇండియా చాలెంజ్ కో ఫౌండర్ రాఘవ, సుబ్బరాజు, పెద్ద సంఖ్యలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు. కార్యకర్తలు మహిళ కార్యకర్తలు రామాలు, .రవి కుమార్ , గడ్డం శ్రీనివాస్ , శ్రీకాంత్ యాదవ్ , పావని గౌడ్, రామ దేవి, ఆశ మరోజ్, స్వరూప, సుజాత, నిరూప, దివ్య, అరుణ, అనిత రట్టి, నాగమణి, రాజమణి, శోభ, పావని గౌడ్, సుజాత,సాయి నందన్ ముదిరాజ్, అనిల్ యాదవ్, శివ యాదవ్, నర్సింహా రెడ్డి , ప్రవీణ్ యాదవ్, సతీష్ యాదవ్ , శ్రీశైలం యాదవ్, బుయ్య మలేష్ గౌడ్ , నవీన్ గౌడ్ , స్వామి ముదిరాజ్ , శివాజీ, మహేష్ కుమార్, పాల్గొన్నారు.

# నియామక పత్రం అందజేస్తున్న సంఘం అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్..



**–శాశ్వత డైరెక్టర్ గా బల్ల విశ్వేశ్వరయ్య..**

**వేములవాడ ఫిబ్రవరి 17 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి, రేణుక ఎల్లమ్మ గౌడ నిత్యాన్నదాన సత్ర, భవన ట్రస్ట్ శాశ్వత డైరెక్టర్ గా బల్ల విశ్వేశ్వరయ్య గౌడ్ ను నియమించినట్లు శ్రీ రాజరాజేశ్వరి, రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదానం సత్రం అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని సోమవారం సత్ర భవనంలో అందజేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ అఖిల భారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ్ నిత్య అన్నదాన సత్రం, భవన ట్రస్టు అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఆయన తెలిపారు. ఆయన నియామకానికి సహకరించిన శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్ర భవనం గౌరవ అధ్యక్షులకు తల్వార్ సుమన్ కు, సత్రం అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సత్రం అధ్యక్షులు మాట్లాడుతూ అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి, రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్ర భవనంలో సుమారుగా1, 620 సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని ఆయన విన్నవించారు. దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో అన్నదాన సత్ర భవనం నెలకొల్పడం, దాతలు సహకారంతో నిత్యం అన్నదానం కార్యక్రమం, అలాగే రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల కోసం సత్రంలో వసతి గదుల సౌకర్యం కల్పిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి17(మనవార్త ప్రతినిధి):** టిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా హనుమకొండ, ఎన్జీవోస్ కాలనీలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో కలిసి వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.నాడు సమైక్యాంధ్ర పాలనలో, విద్యుత్ సంక్షోభాలతో, తాగునీటి, సాగునీటి సమస్యలతో, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో స్థానికేతరుల పెత్తనం తో రాజకీయ ఆర్థిక సామాజిక పక్షపాత ధోరణి కారణంగా అన్ని రంగాల్లో వెనుకబడుతున్న తెలంగాణ సమాజాన్ని ముందు వరుసలో నిలబెట్టడానికి పుట్టిన తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర అగ్రభాగాన ఉంటుందని అన్నారు.తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ ఆనవాళ్లు ఉంటాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చెయ్యడం పైన పెట్టిన దృష్టి తన పాలనతో ప్రజల పై చెరగని ముద్ర వెయ్యడం పై పెట్టాలని గుర్తు చేశారు.రాజకీయాలు ఎలా ఉన్నా కేసీఆర్ వారి ఉద్యమ చరిత్ర, వారి తెగింపు, తెలంగాణ సాధించడానికి వారు చేసిన త్యాగం, తెలంగాణ ప్రజల పట్ల వారికున్న అకింతభావం, ప్రేమ ఎవరూ కాదనలేరు.తెలంగాణ లో రాజకీయాల్లో రాణించాలనుకునే యువత కేసీఆర్ జీవితాన్ని, వారి రాజకీయ ప్రయాణాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఒక రాజకీయ నాయకుడికి ప్రకృతిపై, ప్రజల పై, పాడి పంటల పై ప్రేమ ఉంటే పాలన ఎలా ఉంటుందో కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసి చూపించారని కొనియాడారు.అతి త్వరలోనే ప్రజా బాహుల్యంలోకి కేసీఆర్ రావడం తో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టివేత



**వాజేడు పిబ్రవరి 17 (మనవార్త** )ములుగు జిల్లా వాజేడు మండలంలోనీ పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పేరూరు ఎస్ఐ జి.కృష్ణప్రసాద్ తన సిబ్బందితో పెట్రోల్ ఇంగ్ చేస్తుండగా పేరూరు పోలీస్ స్టేషన్ పరదిలో గల రాంపురం,భీమవరం ఇసుక లోడింగ్ ప్రతాలను అకస్మికంగా తనిఖీ చేయగా పేరూరు గ్రామానికి చేయందున తునురి చంటి,దాసరి రామయ్య, చెరుకూరు గ్రామానికి చేందిన కాకరల పూడి. ప్రవీణ్ అను వారు తమ ట్రాక్టర్లలో ఇసుకను ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా తరలిస్తుండగా వారిని పట్టుకొని వారిమీద కేసులు నమోదు చేసారు.ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇక ముందు ప్రభుత్వం నుండి అనుమతులు పొందకుండ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## నీలం ఆసుపత్రి నేతృత్వంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం



**జహీరాబాద్, ఫిబ్రవరి 17 (మన వార్తా):** పేద ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఈ నెల 20 న ఫ్రెండ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉచిత మెగా ఆరోగ్య శిభిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రముఖ సామాజిక కార్యకర్త మొహమ్మద్ ఇమ్రాన్ మొహియుద్దీన్ విలేకరుల సమావేశంలో తెలిపారు. శిభిరంలో గైనకాలజి కన్సల్టేషన్ (స్త్రీ ప్రత్యేక నిపుణులు), క్యాన్సర్ డాక్టర్ కన్సల్టేషన్, సర్జర్ కన్సల్టేషన్, ఫీజిషియన్, హార్ట్ స్పెషలిస్ట్, 2డి ఈకొ (గుండె స్కానింగ్), అల్ట్రా సౌండ్ స్కాన్ తదితర వైద్య పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన మందులను కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు మొహమ్మద్ ఇమ్రాన్ మొహియుద్దీన్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ మొహమ్మద్ నవాజ్ అలి, డాక్టర్ రాజేందర్ బైశెట్టి మాట్లడుతూ సేవా భావంతో నిర్వహిస్తున్న ఉచిత మెగా ఆరోగ్య శిభిరంలో నీలం ఆసుపత్రి వైద్య బృందం తో పాటు, ఇతర వైద్య నిపుణులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నట్లు తెలిపారు. జహీరాబాద్ ప్రాంత ప్రజలు మగా ఆరోగ్య శిబిరాన్ని అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశంలో స్వచ్ఛంద కార్యకర్త సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



**–హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి17(మనవార్త ప్రతినిధి):** అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఐసీడీఎస్ అధికారులు, సూపర్ వైజర్లు, పంచాయతీరాజ్ అధికారులతో అంగన్వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏరియాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పెయింటింగ్, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన పనులను నాణ్యతగా త్వరగా పూర్తి కావాలన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తయినట్లయితే వెంటనే బిల్లులు సమర్పించి వాటికి పేమెంట్ జరిగేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన..



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండలంలో పెద్ద లింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ పరిశీలించడానికి జిల్లా పరిశీలన టీం సభ్యులు గోవర్ధన్ సార్ ప్రధానోపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి,వంశీధర్ సార్ పాఠశాలకు విచ్చేసి అన్ని సబ్జెక్టులు బోయిని తిరుపతి ప్రధానోపాధ్యాయులు పెద్ద లింగాపూర్ వారి అధ్యక్షతన పరిశీలించడం జరిగింది. అన్ని రకాల సబ్జెక్టులను పరిశీలించిన అనంతరం టీం సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేసి ప్రతి రికార్డు సరైన పద్ధతిలో ఉంది అని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి వారు టీం సభ్యులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి పరిశీలన కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కొమ్ము రమేష్,మంద పద్మలత,రొండ్ల జగన్మోహన్ రెడ్డి,ములుగు అరుణ,ఎనగందుల ఉమారాణి,సూరంపల్లి శ్రీనివాస్,కొండా రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా పెద్దగట్టు (గొల్ల గట్టు) లింగమంతుల జాతర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 17 ( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా లోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం పెద్దగట్టు లో లింగమంతుల స్వామి జాతర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. భక్తుల గర్జనలు, సంప్రదాయ కత్తి–కటార్ల విన్యాసాలు, డప్పుల మ్రోగుళ్లు, భక్తి సంద్రంగా మారిన పరిసరాలు%ౌ% ఇదంతా పెద్దగట్టు మహాజాతర లో భాగమై భక్తులకు అపురూప అనుభూతిని కలిగిస్తోంది. రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర .మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర తర్వాత తెలంగాణలో అత్యంత విశేషంగా జరిగే జాతరగా పెద్దగట్టు జాతర ప్రసిద్ధి పొందింది. యాదవుల ఆరాధ్య దైవమైన లింగమంతుల స్వామి కి అంకితం అయిన ఈ జాతర ప్రతి రెండేళ్లకోసారి ఘనంగా నిర్వహిస్తారు. దాదాపు 300 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మహోత్సవం ఐదు రోజుల పాటు నడుస్తుంది. భక్తుల రాకతో జాతర ఊపందుకుందిఆదివారం అర్ధరాత్రి కేసారం నుంచి పెద్దగట్టు దేవరపెట్టె రాకతో ఈ జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి లక్షలాది భక్తులు తరలి వచ్చారు. భక్తులు సంప్రదాయ ఆయుధాలైన కత్తులు, కటర్లు, డప్పులతో స్వామివారిని ఆరాధిస్తూ గుట్టపైకి చేరుకొని మొక్కులుచెల్లించుకుంటున్నారు. భక్తి సంద్రంగా మారిన పెద్దగట్టుపెద్దగట్టు పరిసర ప్రాంతం భక్తుల తాకిడితో కిక్కిరిసి పోయింది. భక్తులు తమ ఇళ్లలో గంపలు తీసుకువచ్చి, సంప్రదాయ ఆయుధాలతో గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తమ భక్తిని ప్రదర్శిస్తున్నారు. యాదవ పూజారులు బోనాలు సమర్పించి, పోలు ముంతలు, బొట్లు, కంకణాలంకరణలు చేసి నైవేద్యం అర్పిస్తున్నారు.

## పూలే విదేశీ విద్యా జ్యోతి పథకంలో బీసీల కోటా పెంచాలి



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి17(మనవార్త ప్రతినిధి):**పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం కింద విదేశాలకు వెళ్లే బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచాలనే ప్రతిపాదిత ఫైలుపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు ముఖ్యమంత్రికి లేక ద్వారా విజ్ఞప్తి చేసినారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం ద్వారా ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఉన్నత చదువుల కోసం విదేశాలకు 300 మంది బీసీ విద్యార్థులను విదేశాలకు పంపిస్తున్నారు కానీ పథకానికి దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య పెద్ద మొత్తంలో ఉండటం వలన విదేశాలకు వెళ్లి చదువుకోవాలనే బీసీ విద్యార్థుల కల కలగానే మిగిలిపోతున్న నేపథ్యంలో విదేశాలకు పంపే విద్యార్థుల సంఖ్యను 300 నుండి 1000 కి పెంచాలనే ప్రతిపాదిత ఫైలు ఆరు నెలలుగా ముఖ్యమంత్రి వద్దనే పెండింగ్ లో ఉండటం వలన బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది కాబట్టి సంబంధిత ఫైలు పై ముఖ్యమంత్రి తక్షణమే నిర్ణయం తీసుకోవాలని బీసీ జాక్ తరఫున ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రమేష్, సతీష్, రాము తదితరులు పాల్గొన్నారు

## రాజా మార్కండేయ సినీ యూనిట్ సంబరాలు




**గజ్వేల్ ఫిబ్రవరి 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)** శ్రీ జగన్మాతా రేణుక క్రియేషన్ పతాకంపై నిర్మించిన రాజా మార్కండేయ వేట మొదలైంది చిత్ర యూనిట్ సభ్యులు గజ్వేల్ ప్రాంతంలోని ఒక ప్రైవేట్ గెస్ట్ హౌస్ లో ఆటపాటలతో గెట్ టుగెదర్ పార్టీ నిర్వహించారు ఈ సందర్భంగా డైరెక్టర్ బన్నీశ్వంత్ ప్రొడ్యూసర్స్ సామా శ్రీధర్,వెంకట్ గౌడ్, హీరోయిన్ దేవి, మ్యూజిక్ డైరెక్టర్ మీరావాలి, కో ప్రొడ్యూసర్ గౌరీష్ రెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ జగన్మాత రేణుక క్రియేషన్ పతాకంపై చిత్రీకరించిన ఫోర్ ఫౌండర్స్ ఆధ్వర్యంలో రాజా మార్కండేయ వేట మొదలైంది అనే సినిమాను ఎంతో ఇష్టంతో నిర్మించామని ఈ చిత్రం ఎంతో సందేశాత్మకమైన చిత్రమని, ప్రేక్షకులను కచ్చితంగా ఎంటర్టైన్ చేస్తుందని త్వరలో ఈ సినిమాను రిలీజ్ చేసి ప్రేక్షకు ముందుకు తీసుకువస్తామని అన్నారు. మా యొక్క చిత్రాన్ని విజయవంతం చేయాలని ప్రేక్షక మహాశయులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్స్ సామ శ్రీధర్, పంజాల వెంకట్ గౌడ్, కో ప్రొడ్యూసర్ గా గౌరిశెట్టి శ్రీనివాస్,విలన్ పాత్రదారుడు నాగేష్ ,హీరోయిన్ దేవి ,సామ నరేష్ ,గౌరిశెట్టి శ్రీనివాస్ ,పూజారి పాత్రలో మెప్పించిన వంగపల్లి అంజయ్య స్వామి, ఫ్రెండ్స్ పాత్రలో నటించిన సామ నికిత, భార్గవి,డైరెక్టర్ బన్నీ యశ్వంత్ ,మ్యూజిక్ డైరెక్టర్ మీరావలి షేక్, మేకప్ ఆర్టిస్ట్ రమ్యశ్రీ బిట్టు ,అసిస్టెంట్ డైరెక్టర్ శంకర్ ధరావత్ , టెక్నీషియన్స్ , చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య సోమవారం రోజు సాయంత్రం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు , ఆలయ కమిటీ నిర్వాహకులు , డప్పులు , డోళ్లు , శివసత్తుల షిగాల , దేవతామూర్తుల ఏశాల మధ్య పెద్ద ఎత్తున్న బీర్ల అయిలయ్యకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర , ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండి పాడి పంటలు సమృద్ధిగా పండాలని మల్లన్న స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వంపై చెరగని సంతకం కేసిఆర్



**–కె.యు లో ఘనంగా బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు..**

**కె.యు క్యాంపస్,ఫిబ్రవరి 17 (మన వార్త )** స్వరాష్ట్రం కోసం ఉద్యమ పార్టీని స్థాపించి తనదైన మొక్కవోని దీక్షతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన కారణజన్ముడు, బంగారు తెలంగాణ స్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను కాకతీయ యూనివర్సిటీ బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఇంచార్జి జెట్టి రాజేందర్ అధ్యక్షతన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి ఘనంగా నిర్వహించడం జరిగింది. వృక్షార్చన కార్యక్రమంలో పార్టీ ముఖ్యులు డా. బొల్లికొండ వీరేందర్, డా, పాలమాకుల కొమురయ్య, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, బిఆర్ఎస్వి క్యాంపస్ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి స్వరాష్ట్ర సాధకుడు, సాధించిన రాష్ట్రం యొక్క సుస్థిర అభివృద్ధి స్థాపకులు కేసిఆర్ జన్మదినం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం ఒక మహత్తరమైన కార్యక్రమం అని వారు అన్నారు. అనతికాలంలోనే మళ్లీ తెలంగాణ ప్రజలు కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకోవడం చూస్తుంటే ఆయనకు తెలంగాణ మధ్య ఉన్న తల్లీబిడ్డల బంధం గురించి అర్థం చేసుకోవచ్చని వారు అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్లు డా అరూరి రంజిత్, లంక రాజగోపాల్, కలకోట్ల సుమన్, కందికొండ తిరుపతి, నేతలు గొల్లపల్లి వీరు, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, పస్తం అనిల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత సమాజ నిర్మాణానికి మానవ అవయవ అక్రమ రవాణా నిర్మూలనకు అందరం కలిసి పని చేద్దాం



**–వరంగల్ తహసిల్దార్ మహ్మద్ ఇక్బాల్...**

**వరంగల్ జిల్లా ఫిబ్రవరి17(మనవార్త ప్రతినిధి):**మానవ అక్రమ రవాణా, బాండెడ్ లేబర్,వెట్టి చాకిరి నిర్మూలనకై ఐజేయం, వారు రూపొందించిన గోడ ప్రతులను స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ సిడబ్ల్యుసి చైర్పర్సన్ సీనియర్ సిటిజన్ జ్యుడీషియల్ కమిటీ మెంబర్ కే అనితారెడ్డి, స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాలడుగుల సురేందర్,డాన్ బస్కో ,నవజీవన్ అసిస్టెంట్ డైరెక్టర్ పి ,సంతోష్ కుమార్,సిబ్బంది శారద,రాజు, పాలడుగుల నిఖిత సేవా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఐత ఉషా భాస్కర్, ఉపాధ్యక్షుడు గండి ఆనంద్ మై ఛాయిస్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కలికోట చిరంజీవి విశ్రాంత లెక్చరర్ కుమారస్వామి,హస సంస్థ అధ్యక్షుడు గజ్జి దినకర్ గురుదక్షిణ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకురాలు ధనలక్ష్మి వరంగల్ మండల ఆర్,ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణ,బాండెడ్ లేబర్,బాల్య వివాహాలు,వెట్టిచాకిరి,మానవ అవయవ దోపిడీ,లైంగిక వేదింపులు,హింస నిర్మూలనకు స్వచ్ఛంధ సంస్థలు ప్రభుత్వం కలిసి పని చేసిన నాడే స్వేచ్ఛాయుత సమాజ నిర్మాణం సాధ్యపడుతుందని దాని కోసం తను కృషి చేస్తానని తహసిల్దార్ మహ్మద్ ఇక్బాల్,డా, కే అనితారెడ్డి లు అన్నారు.

## ఎస్సీ ఎస్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్




**వరంగల్ జిల్లా ఫిబ్రవరి17(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య సోమవారం హైదరాబాదులో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కోరారు కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడుకోవడమే అధ్యాపకుల ప్రథమ కర్తవ్యం అని అన్నారు చదువుల్లో తక్కువ సామర్థ్యం కనబరిచిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు వారు ఫెయిల్ కాకుండా ఉత్తీర్ణత సాధించేలా పరీక్షలకు సంసిద్ధం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టి గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గో%శీ%టి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు హర్షం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో ఘనంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 17( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ 71 వ జన్మదిన వేడుకలు.జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్,మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కే సి ఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌరస్తా లో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. లాంగ్ లైవ్.. లాంగ్ లైవ్ కేసిఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతకుముందు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, పదేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి, సంక్షేమ%శీ%లో తెలంగాణ రాష్ట్రాన్ని ముందువరుసలో ఉంచి కాళేశ్వరం జలాల ద్వారా చెరువుకు,కుంటలు నింపి పంట పొలాలను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు కే సి ఆర్ అని కొనియాడారు. కేసీఆర్ ధీర్ఘాయుష్యుతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు ఆకాంక్షించారు. మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు.అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర పట్టణ అధ్యక్షుడు రాజ్ కుమార్,మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వరరావు,సొసైటీ చైర్మన్ పోనగంటి సంపత్, కనపర్తి లింగరావు, పోడేటి రామస్వామి,మాజి కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్ మద్ది లావణ్య, నాయకులు మనోహర్ రావు, సత్యనారాయణ రావు, నవీన్ కుమార్, ములుగు దిలీప్, భోగం వెంకటేష్, మద్ది సంపత్ తోట లక్ష్మణ్, జే కే,వార్డు అధ్యక్షులు మంద రాజేష్, వీరస్వామి, మాణిక్యం,సలీం,రామస్వామి, మల్లికార్జున్ రమేష్ ఓదెలు,మధుసూదన్ రెడ్డి, టీ ఆర్ ఎస్ వి నాయకులు కొమ్ము నరేష్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే చేసుకొని వారికి మరోఅవకాశం..




**–మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్.**

**జమ్మికుంట, ఫిబ్రవరి 17( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో ప్రత్యేక కులగణన సర్వే చేయించుకొని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరోక అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ప్రత్యేక సర్వే జరిగినప్పుడు అందుబాటులో లేని వారి కోసం సర్వే చేసుకొనెందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోక అవకాశం కల్పించిందని అన్నారు. దీనికి గాను టోల్ ఫ్రీ నెం. 8712037400 కు కాల్ చేసి మీయొక్క చిరునామా తెలిపినచో సంబంధిత అధికారిని పంపించి సర్వే నిర్వహిస్తామని ప్రజలకు తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 26 వరకు ఉంటుందని మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి కోరారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..



**–ప్రత్యేక హోమం, పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**

**హుజూరాబాద్, ఫిబ్రవరి 17( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని, హుజురాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యేక పూజలు, సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ, సంప్రదాయపూర్వకంగా హోమం నిర్వహించగా, కేసీఆర్ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో నిండు నూరేళ్ళు ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహానేత కేసీఆర్ ఆశయాలు సుసంపన్నం కావాలని మనసారా కోరుకుంటున్నా అని చెప్పారు.ఆయన నేతృత్వంలో గడిచిన 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ, సంక్షేమాన్ని ప్రతి ఇంటికి అందించిన గొప్ప నాయకుడిగా కేసీఆర్ నిలిచారని చెప్పారు.తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ నేతృత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ తిరిగి అధికారంలోకి రావడం అనివార్యమని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## హోరా హోరీగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు



**–గెలుపు పై ఎవరి ధీమా వారిదే...**

**–ముందంజలో పూల రవీందర్...**

**వరంగల్ జిల్లా ఫిబ్రవరి17(మనవార్త ప్రతినిధి):** ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొందుతూ క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయ పెన్షన్ దారుల హక్కుల కై పోరాడుతూ, పాఠశాలల స్థితిగతులను ప్రత్యక్షానుభవంతో పరిక్షించిన వ్యక్తిత్వం కలిగిన సామర్థుడు పూల రవీందర్, ఓటుకు రేటు నిర్ధారించే వ్యాపారవేత్తలు పోటీలో ఉన్న సామాన్య వ్యక్తి పూల రవీందర్. దశాబ్దాల కాలం విద్యాభివృద్ధి కోసం, ఆ పై సంఘ నాయకుడిగా ఉపాధ్యాయ హక్కుల కోసం ఉద్యమించిన పేరు కలిగిన వ్యక్తి గా అందరిలో ఒకడిగా, విద్య గడించాలని కలలుగన్న సామాన్య ప్రజలకు పాఠశాలలు అందుబాటులో రాని నుండి, విద్యాహక్కు చట్టం రూపు దిద్దుకోక ముందు నుండి విద్య అందరికీ అందుబాటులో ఉండాలన్న కోరిక , డిజిటల్, అంతర్జాలం, రోబో, కృత్రిమ మేధ బోధనా ఉపన్యాసాలు అందుబాటులోకి వచ్చిన నేటి కాలంలో వెనకబడుతున్న సర్కారీ విద్య పై గళం ఎత్తాలంటూ విద్య హక్కులను రక్షించాల్సిన ప్రభుత్వాలు స్వపరిపాలనలో మంట గలుపుతుంటే చూస్తూ తల్లడిల్లుతు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో నిలిచాడు. గతం నాస్తి కాదు , అది అనుభవాల ఆస్తి అనే నినాదంతో సుమారు అరశతాబ్దం పైగా బడితో, విద్యావ్యవస్థలోని అనేక రకాల భాగస్వాములతో అనునిత్యం ప్రత్యక్ష సంబంధం కలిగిన నాయకుడిగా, రోజూ కొన్ని గంటల సమయమైనా నా బడులు, నా ఉపాధ్యాయులు, నా వ్యవస్థ అని మస్తిష్కాన్ని మరొ యంత్రంలా పని చేయిస్తున్న నాయకుడు, తనకు బడితో, ఉపాధ్యాయులతో, అధికారులతో, ప్రజా ప్రతినిధులతో ఉన్న సంబంధాలతో గెలువు పై ధీమా వ్యక్తం చేశాడు తనకంటూ ఇతరత్రా , వ్యాపారాలు చెయ్యాలన్న ఆలోచన, రాజకీయ బాటలోకి వెళ్ళాలన్న కార్యాచరణ ఏ మాత్రం లేవని, నిన్న, నేడు, రేపు, ఎప్పటికైనా నేను విద్యారంగ పక్షమే ఆని అందుకే తనకు అవకాశం ఇవ్వాలని అన్నారు.

## సర్వేనెంబర్ 36/1లో 16 గుంటలభూమి ప్రభుత్వకార్యాలయాల కోసం తీసుకొని అన్యాయం చేశారు




**–మాకు నష్టపరిహారం కట్టించండి లేదా మాభూమి మేము దున్నుకుంటాం.రైతు పల్లె పెద్ద జంగయ్య ...**

**ఫిబ్రవరి 17.( మన వార్త ప్రతినిధి)**

మిడ్జిల్ మండలం మిడ్జిల్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 36/1లో 16 గుంటల భూమికి తక్షణమే జిల్లా కలెక్టర్ కి రిపోర్ట్ పంపించి నష్టపరిహారం చెల్లించాలని రైతు పల్లె పెద్ద జంగయ్య ప్రభుత్వ అధికారులనుమొరపెట్టుకున్నారు.ఎన్నిసార్లు ఆఫీసుల చుట్టూ తిరగాలి మేము అన్నదమ్ములము పల్లె చిన్న జంగయ్య పల్లె కృష్ణయ్య ముగ్గురం కలిసి ప్రభుత్వ కార్యాలయాల అవసరం కోసం మా సొంత పట్టా భూమిని ఇవ్వడం జరిగింది.దాని గాను ప్రభుత్వ అధికారులు ఆనాటి పెద్దలు సర్వేనెంబర్ 10లో 05 గుంటల భూమిని మరియు ప్రభుత్వం మార్కెట్ వాల్యూషన్ ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని అంతేకాకుండాగ్రామపంచాయతీ స్థలాలలో ముగ్గురికి ప్లాట్లు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేపిస్తామని ఆనాటి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మరియు అప్పటి ప్రజాప్రతినిధులు చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదు.ఇన్ని రోజుల నుండి కాలయాపన చేస్తూ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి మాకు రావాల్సినటువంటి నష్టపరిహారాన్ని చెల్లించి మాకు న్యాయం చేయగలరని మనవి. లేని పక్షంలో మా భూమిని మేము వ్యవసాయం కోసం దున్నుకుంటామని అధికారులకు చెప్పడం జరిగింది.

## 24 గంటల్లో మాజీ సర్పంచ్ ఆనంద్ కృషితో కబ్రస్థాన్ లో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు



**కల్వకుర్తి ఫిబ్రవరి 17 (మన వార్త ప్రతినిధి )** కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ వెనుక ఉన్న కొత్త ఖాబ్రాస్తాన్ లో పది సంవత్సరాల నుండి కరెంటు సమస్య ఉందని గత ప్రభుత్వం పట్టించుకోలేదని కరెంటు ఏర్పాటు చేయమను ఖబ్రస్తాన్ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఈ విషయం ప్రియతమ నేత నాయకులు ఎమ్మెల్యే శ్రీ కాశిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే డీ.ఈ కు ఫోన్ చేసి చెప్పారని తర్వాత ఆనంద్ కుమార్ కల్వకుర్తి ఏఈ కి ఫోన్ చేసి కబ్రస్థాన్ సమస్యను 24 గంటల్లో 3.50.000 తో కబ్రస్తానికి కావలసిన పది కరెంటు స్తంభాలను. వైర్. అలాగే లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు.అలాగే ఇంకా వాజూ ఖానా. మినీ వాటర్ ట్యాంక్.అబ్రస్థాన్ కు అవసరమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులతో వాజూ ఖానా ఏర్పాటు చేయడంజరుగుతుందని.అలాగే మినీ వాటర్ ట్యాంక్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ముస్లిం మైనార్టీ నాయకుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపాలిటీ దినదిన పెరుగుతుంది కావున హిందువులకు ముస్లింలకు క్రైస్తవులకు స్మశాన వాటిక స్థలం కేటాయించాలని ఆయన ఈ విషయం కల్వకుర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, సాబేర్. నాయకులు సోఫి, ఆరిఫ్,పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్, ముస్లిం మైనారిటీ నాయకులు సలామ్ సుబ్బు అబ్బు చోటు మోహిజ్ అజార్. ఇజస్. సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా జాబ్ మేళ





**కల్వకుర్తి.ఫిబ్రవరి 17 మనవార్త ప్రతినిధి**

**–సీ.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులుఆద్వర్యంలోవిజయవంతంగా మహిళా జాబ్ మేళాపెద్దఎత్తున పాల్గొన్న కల్వకుర్తి పట్టణ ప్రాంత మహిళలుత్వరలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని మండలాల్లో మహిళా జాబ్ మేళ ద్వారా రిక్రూట్మెంట్ డ్రైవ్స్ కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహిళా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపనీ ప్రతినిధుల బృందం జాబ్ మేళలో పాల్గొన్న కల్వకుర్తి పట్టణ ప్రాంత మహిళల నుండి అప్లికేషన్స్ స్వీకరించడం జరిగింది,త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మహిళా జాబ్ మేళలు నిర్వహించి రిక్రూయిట్మెంట్ చేపట్టనున్నారు.ఈ సంధర్భంగాటాస్క్ – సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఇంత మంచి అవవకాశన్ని కల్వకుర్తి నియోజకవర్గ మహిళలకు అందుబాటులోకి తెచ్చిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి,వారికి అన్ని ఆర్థిక భరోసాను అందించి,వారు అన్ని రంగాలలో ముందుండి మహిళాసాధికారతసాధించడానికి ఎప్పుడు కూడా తన వంతు కృషి చేస్తానని ఈ జాబ్ మేళకు విచ్చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న మహిళామణులు అందరికీకృతజ్ఞతలుతెలియజేశారు.జాబ్ మేళాలో పాల్గొన్న మహిళామణులు మాట్లాడుతూమహిళల కోసం ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టి,మహిళల ఎదుగుదలకు గొప్ప సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి,ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గమహిళలు, ప్రముఖఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు బృందంలో పాటు టాస్క్ సిబ్బంది, మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు..




**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి వారి ఆధ్వర్యంలో తొలి ముఖ్యమంత్రి.మాజీ సీఎం కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలను బి.ఆర్.ఎస్ కార్యకర్తలు సోమవారం రోజున ఘనంగా నిర్వహించి బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేశారు.మండలంలోని ఆస్పత్రుల్లో పార్టీ శ్రేణులు రోగులకు పండ్లను పంపిణీ చేశారు.అనంతరం సిద్దం వేణు సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి వారు మాట్లాడుతూ 2001లో టీఆర్ఎస్ స్థాపించి ఉద్యమ జెండా ఎత్తిన కేసీఆర్ పద్నాలుగేండ్లు ఆ జెండా దించలేదని తెలంగాణ సబ్బండ జాతిని ఏకతాటిపై తీసుకొచ్చి ప్రతి ఒక్కరినీ ఉద్యమంలో భాగస్వాములను చేయడం కేసీఆర్‌కే చెల్లిందని అన్నారు.ఏదైనా మంచి చేయాలనుకుంటే, ప్రజలకు మేలు జరుగుతుందంటే కేసీఆర్ ఎక్కడా రాజీపడరని అందుకు నిదర్శనం తెలంగాణలో అమలైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలేనని అన్నారు. మిషన్ కాకతీయ కాలువల ద్వార ప్రతి రైతు పంట పొలలాకు నీరు అందిందని అన్నారు.దళితుల కొరకు మూడు ఎకరాల భూమి,దళితబంధు పథకం ప్రవేశపెట్టారని దళితుల వాడల అభివృద్ధి చేసారని అన్నారు.తెలంగాణ చెరువులకు జీవకళ తీసుకురావడం కోసం చేపట్టిన మిషన్ కాకతీయ కావచ్చు.ఇంటింటికి తాగునీటిని అందించడం కోసం చేపట్టిన మిషన్ భగీరథ కావచ్చు.ముందు చూపుతో కేసీఆర్ చేపట్టిన ఈ పథకాలను నీతి ఆయోగ్ సైతం ప్రశంసించిందని గుర్తుకు చేసారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో అపర భగీరథుడయ్యాడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు మండల ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఓ గా బాధ్యతలను స్వీకరించిన రాజిరెడ్డి




**హసన్ పర్తి ఫిబ్రవరి17(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల విద్యాశాఖాధికారిగా ఎర్ర రాజిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గత రెండేళ్ళుగా మండల నోడల్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న రాజిరెడ్డి అందరికి చిరపరిచితులు. ఎంఇఓగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఎంఆర్సీలో జరిగిన సమావేశంలో రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పనతో పాటు విద్యాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్, ఎల్ఇపి లను సమర్దవంతంగా నిర్వహించాలని కోరారు. విద్యార్థుల ఆదార్ అప్ డేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సంధర్భంగా అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రదానోపాధ్యాయులు రాజిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు,వివిధ సంఘాల బాధ్యులు ఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.